



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 25 ఆగస్టు 2025 పేజీలు 8


### ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం

# మా ప్రధాన లక్ష్యం

- మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఘనంగా ప్రారంభం
- ముఖ్య అతిథులుగా మీనాక్షి నటరాజన్, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, పట్నం మహేందర్ రెడ్డి హాజరు



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్‌లో కొత్త జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర పీసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ కలసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవ హారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, "మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీకి కొత్త కార్యాలయం స్థాపన ఒక చిహ్నాత్మక ఘట్టం. పార్టీ కార్యాలయం ద్వారా ప్రజల సమస్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరిం చగ లము. ఇక్కడి పార్టీ కార్యకర్తలు మరియు నాయకులతో కలిసి ప్రజల సంక్షేమం కోసం పని చేయడం మా ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. మిగతా 2లో

# శంకుస్థాపనకే పరిమితం!

- నోముల- ఆగపల్లి లింక్ రోడ్డు నిర్మాణంలో కానరాని పురోగతి
- నాలుగు నెలలు గడిచినా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

2 లో






# 100 ఫీట్ల రోడ్డుపై భారీ అక్రమ నిర్మాణం...!



- అనుమతులకు మించి నిర్మాణాలు
- ప్రభుత్వ నిబంధనలు పాటించని వైనం..
- ఇలాంటి అక్రమ నిర్మాణాల వల్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్య
- అక్రమదారుడిపై మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః వికారాబాద్ పట్టణంలో ఓ వ్యక్తి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణం కొనసాగిస్తున్నాడు. అనుమతులు ఒకలా తీసుకొని నిర్మాణాలు మరోలా చేస్తున్నాడు. ఈ అక్రమ నిర్మాణం 100 ఫీట్ల ప్రధాన రోడ్డు పక్కన కొనసాగించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. పూర్తి వివరాలలోకి వెళితే... మిగతా 2లో

### స్థానిక సంస్థల ఎన్నికలకు

# బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలి



**- మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్**

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో కల్వకుర్తి బీఆర్ఎస్ శ్రేణులంతా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చుని, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.స్థానికంలో బిఆర్ఎస్ గెలుపుకు సమన్వయంతో అందరూ పనిచేసి విజయ డంకా మోగించాలన్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు లేక పాలన అస్తవ్యస్తమైందని, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అదేక్రమంలో సోమవారం రోజున జైపాల్ యాదవ్ పుట్టినరోజును పురస్కరించుకొని మిగతా 2లో

# శంకుస్థాపనకే పరిమితం!



మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 24) : దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణించని చందంలా మారింది మండలంలోని నోముల-ఆగపల్లి లింక్ రోడ్డు పరిస్థితి. నోముల నుండి ఆగపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సీఆర్ఆర్ గ్రాంట్ కింద రూ. 4 కోట్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కానీ రోడ్డు నిర్మాణ పనుల తీరు ఆరంభశూరత్వమైంది. రోడ్డు నిర్మాణంకు శంకుస్థాపన చేసి నాలుగు నెలలు కావస్తున్నా నేటికి పనులు ప్రారంభించలేదు. దీంతో రోడ్డు మొత్తం గుంతలు, బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నోముల- ఆగపల్లి లింక్ రోడ్డు బీటీ నిర్మాణానికి శిలాఫలకం ఏర్పాటు చేయగా ఇప్పటివరకు రోడ్డు నిర్మాణానికి నోచుకోకపోవడంతో హామీ శిలాఫలకానికే పరిమితం అయ్యిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్డు మొత్తం కంకర తేలి, గుంతలమయంగా మారడంతో ప్రయాణం నరకప్రాయంగా ఉందని ప్రయాణికులు పేర్కొంటున్నారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ఆగపల్లి గ్రామస్థులు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం ఇబ్రహీంపట్నం మీదుగా ప్రయాణిస్తున్నామని దీంతో దూర భారం పెరుగుతుందని వాపోతున్నారు. నిత్యం ఈ రోడ్డు గుండా తిరుమల ఆయిల్ కంపెనీ లారీలు అధిక లోడ్‌తో ప్రయాణించడం వలన రోడ్డు మొత్తం గుంతలమయంగా మారిందని, కాలుష్యాన్ని వెదజల్లే ఈ ఆయిల్ కంపెనీపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే , అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టి , ప్రయాణికుల ఇక్కట్లు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



### ★ వెంటనే ప్రారంభించాలి..

నోముల- ఆగపల్లి లింక్ రోడ్డుకు మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులు జాప్యం చేస్తుండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. కాంట్రాక్టర్ వెంటనే రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలి.
– అశ్వాల మహేష్, గ్రామస్థుడు, ఆగపల్లి



### ★ జాప్యం గర్హనీయం...

లింక్ రోడ్డును బీటీగా మార్చడం కోసం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన చేసి నాలుగు నెలలు గడిచినా నేటికి పనులు ప్రారంభించకుండా జాప్యం చేయడం శోచనీయం. యుద్ధ ప్రాదిపతికన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించాలి. – చింతకింది వీరేష్ ముదిరాజ్, గ్రామస్థుడు, నోముల



### ★ కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చాం..

లింక్ రోడ్డు నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు జాప్యం చేయకుండా వెంటనే పనులు ప్రారంభించాలని నోటీసులు జారీ చేశాం. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం. – ఎం మల్లారెడ్డి, ఏఈ, పంచాయతీరాజ్

ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం

# మా ప్రధాన లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...** రాష్ట్ర పీసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, “ఈ కొత్త కార్యాలయం పార్టీ కార్యకర్తలకు కేంద్రంగా పనిచేసే వేదికగా ఉంటుంది. స్థానిక ప్రజల సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి ముందుండే విధంగా పార్టీ కృషి కొనసాగించనుంది. కార్యకర్తల అనుభవం, ప్రజల సహకారం అత్యంత కీలకమని నేను విశ్వసిస్తున్నాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జిలు బండి రమేష్, కొలన్ హనుమంత రెడ్డి, మందముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, సత్యం శ్రీరంగం, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబుద్దిన్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, జిల్లా ఏ,బీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్, కార్పొరేషన్ల, డివిజన్ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలి

**మొదటిపేజీ తరువాయి...** కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ముందస్తుగా స్థానిక నేతలతో కలిసి జైపాల్ యాదవ్‌ను శాలువాలతో సత్కరించి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ ఎంపిటిసిలు పాత్లావత్ లచ్చిరాం నాయక్, బండి మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ నాయక్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు జోగు వీరయ్య, ఎల్లగౌడ్, బిక్షపతి, తలకొండపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, చెల్లంపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్‌గౌడ్, సీనియర్ నాయ కులు పంత్యా నాయక్, గంప శ్రీనివాస్ గుప్తా, వెంకటయ్యగౌడ్, బాబా, గుర్కా శ్రీకాంత్, నాగార్జున, చెన్నయ్య, యాదయ్య, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 100 ఫీట్ల రోడ్డుపై భారీ అక్రమ నిర్మాణం...!

**మొదటిపేజీ తరువాయి...** వికారాబాద్ పట్టణంలో ఆలంపల్లి రోడ్డు 100 ఫీట్ల ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి భారీగా అక్రమ నిర్మాణం చేపట్టాడు. ఈ భవనం అనుమతి డాక్యుమెంట్ నెం: 507421/విఐకెఎ/0400/2025 ప్రకారం స్టిల్ట్ (పార్కింగ్) ప్లస్ 3 అంతస్తులు మాత్రమే నిర్మించడానికి అనుమతి తీసుకున్నాడు. కానీ భవన యజమాని పర్మిట్‌ను స్పష్టంగా ఉల్లంఘించి స్టిల్ట్ ప్లస్ 4 అంతస్తుల నిర్మాణానికి పిల్లర్లు ఏర్పాటు చేసిన నిర్మాణం సాగిస్తున్నాడు. అంతేకాకుండా స్టిల్ట్ ఫ్లోర్ కేవలం పార్కింగ్ కోసం మాత్రమే వాడుకోవాలని ఉంది. కానీ యజమాని అక్కడ పెద్ద షాప్ (షట్టర్ వేసి) నిర్మించాడు. పార్కింగ్ కోసమే వదలాల్సిన స్టిల్ట్‌ఫ్లోర్‌ను కూడా వ్యాపారం చేసుకునేందుకు షట్టర్ వేసి నిర్మించడంతో వాహనదారలు రోడ్డుపై పార్కింగ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడక తప్పదు. ఇలాంటి వ్యక్తుల వల్ల వేలాది మంది ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులకు గురి కాక తప్పదు. అదేవిధంగా అనుమతులు తీసుకున్న ప్రకారం ఇరువైపులా సెట్ వ్యాక్ వదలకుండా భవనం నిర్మించడంతో స్థానికులు మండిపడుతున్నారు. ఇలాంటి వ్యక్తుల వల్ల తమకు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని తెలుపుతున్నారు. ఇలా ప్రధాన రోడ్డు పక్కన నిబంధనలు ఉల్లంఘించి భారీ ఎత్తున భవనం నిర్మించడం వల్ల రోడ్డు భద్రతకే కాకుండా, పక్క ఇళ్లకు, ప్రయాణికులకు కూడా ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పలువురు మండిపడుతున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తన ఇష్టానుసారంగా భవన నిర్మాణం చేపట్టిన ఇతరులకు ఇబ్బందులు కలిగిచే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీపసుకోవాలని వాహనదారులు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఈ భవనం పర్మిట్ డాక్యుమెంట్‌ను పరిశీలించి, అనుమతులకు విరుద్దంగా కొనసాగే నిర్మాణంపై, అక్రమార్కుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని పలువురు తెలుపుతున్నారు.

### వేదాస్ - ప్రొ.జయశంకర్ బెస్ట్ టీచర్స్ అవార్డులు ప్రధానం..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి ని జరపాలని నేతలు డిమాండ్ చేసారు.ప్రధాన వక్త చెన్నోజు రమణాచారి సీనియర్ తెలంగాణ ఉద్యమ కారులు ప్రసంగించారు.విశ్వకర్మ భవనం వేదికగా ఉత్తమ టీచర్స్ 65మందికి ప్రొఫెసర్ జయశంకర్ సార్ పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ వేడుకను వేదాస్ అసోసియేషన్ తెలంగాణ నిర్వహించింది.ఎస్.సంతోష్ కుమార్ వేదాస్ అధ్యక్షులు తుమ్మల నాగా చారి ప్రధాన కార్యదర్శి వడ్ల నరసింహా చారి కోశాధికారి కవి రఘువీర్ ప్రతాప్ జస్టిస్ చంద్ర కుమార్ కుందారం గణేశా చారి కొలే జగన్నాదం దుబ్బాక కిషన్ రావు ..తదితరులు పాల్గొన్నారు.

### సినీపోలిస్ - క్రాక్స్ సంయుక్తంగా కొత్త ఫ్లేవర్ పరిచయం : వినూత్నమైన సినిమా స్నాక్స్ అనుభవం

హైదరాబాద్, మేజర్ న్యూస్: సినిమా ప్రేక్ష కులకు కొత్తగా మరియు విభిన్నంగా స్నాక్స్ అనుభవం అందించడానికి సినీపోలిస్ ఇండియా మరియు క్రాక్స్ తొలి సారిగా చేతులు కలిపాయి. ఈ భాగ స్వామ్యంలో భాగంగా, రెండు బ్రాండ్లు కలిసి లిమిటెడ్ ఎడిషన్ పాప్‌కార్న్ ఫ్లేవర్‌ను అందిస్తున్నాయి. ఇందులో క్రాక్స్ చీజ్ బాల్స్ రుచిని, సినీపోలిస్ పాప్‌కార్న్ మజాతో మిళితం చేసి ప్రేక్షకులకు వినూత్నమైన టేస్ట్ అందిస్తున్నారు. ఫుడ్ %ు% బేవరేజ్ విభాగంలో సినీపోలిస్ తొలి బ్రాండ్ సహకారం ఇది. ఇది పాప్-కల్చర్ ప్రేరణతో ఉన్న హై-ఎనర్జీ స్నాకింగ్‌కు నూతన దారిని చూపుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని సినీపోలిస్ థియేటర్లలో ఈ కొత్త ఫ్లేవర్ అందుబాటులోకి రానుంది. సినీపోలిస్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ దేవాంగ్ సంపత్ మాట్లాడుతూ సినీపోలిస్‌లో మేము ఎప్పుడూ ప్రేక్షకులకు స్క్రీన్ దాటి మరింత మంచి అనుభవం ఇవ్వడానికి ప్రయత్నిస్తుంటాము. క్రాక్స్‌తో ఈ భాగస్వామ్యం ఫ్లేవర్ ఇన్నోవేషన్‌లో ధైర్యవంతమైన అడుగు. వినోదం, క్రియేటివిటీ, బోల్డ్ స్నాకింగ్‌కి ప్రతీకగా నిలిచిన బ్రాండ్‌తో కలిసి పనిచేయడం మాకు ఆనందంగా ఉంది..

# అంకిరెడ్డిపల్లిలో పోచమ్మ తల్లి బోనాల సందడి

## ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు

### - భారీగా భక్తుల రద్దీ

**కీసర, ఆగస్టు 24 (మేజర్ న్యూస్):**
కీసర మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామం ఆదివారం పండుగ వాతావరణంలో మునిగి పోయింది. గ్రామ దేవత పోచమ్మ తల్లికి అర్పించే బోనాల సందర్భంగా భక్తులు అల్లాడిపోయేంత రద్దీగా జాతర కొనసాగింది. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, బోనములు సమర్పించిన మహిళలతో ఊరంతా సందడిగా మారింది.
ఈ జాతరలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీతో పాటు జిల్లా రూరల్ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కాంటెషేడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి, కీసర మండల అధ్యక్షుడు కోల బాల్ రాజ్ యాదవ్, జిల్లా నాయకులు సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాస్ రావు, ఏలూరు సత్యనారాయణ ముదిరాజ్, కొలుకూరి నాగేష్ ముదిరాజ్, రామకృష్ణ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, సందీప్ ముదిరాజ్, నవీన్ ముదిరాజ్, పొట్ట జంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "బోనాలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజలు ఆచరిస్తున్న సంప్రదాయ పండుగలు మన సంస్కృతిని మరింత బలపరుస్తాయి. భక్తుల కోసం ప్రభుత్వం, స్థానిక ప్రతినిధులు తగిన సౌకర్యాలు కల్పించాలి" అని పేర్కొన్నారు.




# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామోత్సవ కార్యక్రమం

**ధారూర్,మేజర్ న్యూస్ (ఆగస్టు 23):**
శ్రీ సత్యసాయి గ్రామోత్సవాలలో భాగంగా కెరెల్లి సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఎబ్బానూర్,హరిదాస్ పల్లి, గ్రామాలలోని పిల్లలు, ప్రజలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి హనుమాన్ మందిరంలో భజన కార్యక్రమమం నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థి ని విద్యార్థులకు వివిధ రకాలైనటువంటి ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతి ప్రధానం చేశారు. గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు,ఆశ వర్కర్లకు, గ్రామపంచాయతీ కార్మికులకు,అంగన్వాడీ స్కూల్ స్వీపర్లకు సన్మానం చేశారు.గ్రామస్తులకు పులిహొర స్వీట్ ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య విభాగ సమన్వయకర్త భాస్కర రావు పాల్గొని బాల బాలికలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమం ఉదయం ఓంకా రం వేదపఠనంతో మొదలై భజన కార్యక్రమం మరి యు పైన తెలుపబడినటువంటి కార్యక్రమాలు నిర్వ హించుకుని స్వామివారికి మంగళహారతితో ముగిం చడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి రూరల్ కమ్యూనిటీ సెంటర్ సెక్రటరీ ట్రెజరర్ మరియు శ్రీ సత్యసాయి సమితి, కేరెల్లి పదాధికారు లు యువకులు బాలవికాస్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం జరిగింది.



# కురుమలు ఆర్థిక, రాజకీయ రంగాలలో రాణించాలి

- కురుమ సంఘం మండల అధ్యక్షులు అచ్చన పాండు



లేమూరు కురుమ సంఘం నూతన కమిటీ

**కందుకూరు, మేజర్న్యూస్(ఆగస్టు 24):**
కురుమలు ఆర్థిక, రాజకీయ,సామాజిక రంగాలలో ఎదగాలని కురుమ సంఘం మండ ల అధ్యక్షులు అచ్చన పాండు కురుమ అన్నారు. ఆదివారం మండలంలోని లేమూరు కురుమ సంఘం నూతన కమిటీని గౌరవ అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య, ఎగ్గిడి జగదీష్,మోటే రమేష్లతో కలిసి ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రావిచెట్టు రవీందర్,,ప్రధానకార్యదర్శి కడారి మహేందర్, యూత్ అధ్యక్షులు పల్లె శ్రీధర్,ప్రధానకార్యదర్శి చిట్టె రాజేందర్లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ...కురుమలు ఐక్యమత్యంలో అభివృద్ధికోసం తమవంతు సహకారం అందించుకోవాలని అన్నారు.
వచ్చే స్థానిక ఎన్నికల్లో ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్లు సాధించుకోవాల ని పిలుపు నిచ్చారు. అన్ని రంగాలలో రాణించినప్పుడే మనుగడ సాధిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బండ అంజనేయులు, గజాడి మహేందర్, మల్లేష్,రావిచెట్టు వెంకటేష్,ఇమ్మిడి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి...: పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి



**పూడూర్,మేజర్న్యూస్ (ఆగస్టు 24):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని చెన్గోముల్ (మన్నెగూడ) పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ పండగను పురస్కరించుకొని స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డితో కలిసి శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గణేష్ మండపాలకు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు.రాత్రి 10 గంటల తర్వాత మైకులు బంద్ చేయాలని సూచించారు. రోడ్లు బ్లాక్ చేసి ప్రజలకు ఇబ్బందులు కల్పించరాదని అన్నారు. సాధ్యమైనంత వరకు గణేష్ మండపాల దగ్గర సీసీటీవీలు,వాలంటీర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయరాదని అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.గ్రామాలలో ప్రజలంతా కులమ తాలకతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని అన్నారు.



# గెజిట్ రావడం హర్షనీయం



**దోమ, మేజర్న్యూస్ (ఆగస్టు 24)ః** తాము చదువుకున్న సమయంలో ఉపాధ్యాయులుగా బోధించిన జాక వెంకటేశం, మహేంద్ర బహుదూర్కు ఉన్నతాధికారులు జీహెచ్ఎంగా పదోన్నతులు కల్పించడం హర్షనీయమని దోమ మండల పరిధిలోని అయినాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు శ్రీనివాస్, గోపాల్, కృష్ణ అన్నారు. ఆదివారం పరిగి పట్టణం కేంద్రంలో జీహెచ్ఎంలుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో తమ గురువులు నాణ్యమైన విద్యను అందించడంతోనే తాము వివిధ ఉద్యోగాలు, వివిధ వృత్తులలో విధులు నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తమ ఉపాధ్యాయులు ఆయుఆరోగ్యాలతో ప్రశాంతమైన జీవితం కొనసాగించేలా భగవంతున్ని వేడుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు, పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



ఆర్థిక సహాయం అందిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):** ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన కావలి పెద్ద వెంకటయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్ హాస్పిటల్ చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఇప్పాయిపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బాల్ రెడ్డి, కావలి నరసింహులు, వడ్డే చిన్న వెంకటయ్య, బోరింగ్ నర్సింలు, కావలి చిన్న నరసింహులు, పసుల మధు గౌడ్, ఎముకంటి బుడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిర్యాల్లో యువజన కాంగ్రెస్ ఉచిత వైద్య శిబిరం



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 24):** దమ్మాయిగూడ మున్సిపల్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చిర్యాల్ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. యూత్ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బర్లపాటి అరవింద్ బార్లపాటి, దమ్మాయి గూడ యువ అధ్యక్షులు కందాడి శ్రవణ్ రెడ్డి, కీసర మండల ఉపాధ్యక్షులు అఖిలేష్ రెడ్డి మరియు కొమ్ము ప్రవీణ్ లు సమిష్టిగా లైఫ్ లైన్, తులసి హాస్పిటల్ల సౌజన్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంకు చీర్యాలలోని పెద్దలు, మహిళలు యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వారి ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు మప్పు రామారావు, మాజీ అధ్యక్షులు శ్రీకాంత్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జ్ సురేష్, జిల్లా అధ్యక్షులు అజయ్ బొమ్మక్, నాయకులు కందాడి శివరాం రెడ్డి, సింగారెడ్డి హనుమంత రెడ్డి, లక్ష్మీనారాయణ,బక్కని కుమార్, మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కురుమల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి



## మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య

శంకర్పల్లి మేజర్ న్యూస్(ఆగస్టు 24)కురుమల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని శంకరపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. ఆదివారం రోజున శంకర్పల్లి మండలంలోని గోపులారం గ్రామంలో కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గోపులారం గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడిగా బొమ్మే రామచందర్, ఉపాధ్యక్షుడిగా కుంటి సురేష్, ప్రధాన కార్యదర్శిగా రాములు, కోశాధికారిగా విట్టల్, కార్యదర్శిగా ముత్యాలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బండమీది వెంకటయ్య మాట్లాడుతూ కురుమలు ఐక్యతతో ఉండి మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. కురుమలు రాజకీయంగా కూడా రానించాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం కురుమల అభ్యున్నతి కోసం తోడ్పాటు అందించాలని అన్నారు. కురుమల అభివృద్ధికి కురుమ సంఘాలు పాటుపడాలని అన్నారు. కురుమల అభివృద్ధి కోసం తనవంతు కృషి కూడా చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీకాంత్, కృష్ణ, మల్లేష్, చంద్రయ్య, ప్రదీప్, బీరప్ప, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

## –డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) ః ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్‌కుమార్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) చేవెళ్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం తరగతులు నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలను సందర్శించి తరగతులు బహిష్కరించి పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడి రోజురోజుకు పెరిగిపోతుందని, టీవీ, పేపర్స్‌లలో భారీ యాడ్స్ ద్వారా అమాయక తల్లిదండ్రుల నుంచి అడ్మిషన్లు తీసుకుని లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఆదివారం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల ఒత్తిడి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలో విద్యార్థులు పిట్టల్లా రాలి పోతున్నారని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్హత బీఈడీ చేసినటువంటి టీచర్లు లేరని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బాత్‌రూంలు, మూత్రశాలలు లేవని అన్నారు. ప్రభుత్వ నిబం. దనలకు విరుద్ధంగా స్కూల్ సెల్లార్లో తరగతులు నిర్వహిస్తున్నారని డీఈవో,




ఎంఈవో పాఠశాలను సందర్శించి శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్పోరేట్ విద్యాసంస్థ అయిన శ్రీచైతన్య పాఠశాలకు వ్యతిరేకంగా ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు మాల చందు, రిషికిరణ్, అల్తాఫ్, జుబేర్, కైఫ్, శివకుమార్, శ్రీనివాస్, విద్యార్థులు ఉన్నారు.

# సింగల్ విండోల గడువు పెంపుపై ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకవర్గం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఆగస్టు 24) : డిసిసిబి డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్ ల గడువును ఈనెల 15 నుంచి మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో సింగల్ విండో పాలకవర్గం మర్యాదపూర్వకంగాకలిసి నట్లు తెలిపారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి లకు, డిసిసిబి డైరెక్టర్లలు, ఆమనగల్లు సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ సింగల్ విండో పాలకవర్గంతో కలిసి ఎమ్మెల్యేను సన్మానించి పుష్పగుచ్చం అందజేసినట్లు ఆయన వివరిం చారు. ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ రైతుల సమస్యలను స్వతహాగా అనుభవించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతులకు సింగల్ విండోలు వెన్నుముక్కలా నిలవాలనె ఉద్దేశంతో డైరెక్టర్లు లు, చైర్మన్ ల గడువును మరో ఆరు నెలలు పొడిగించడం పట్ల రైతులకు మేలు చేకూరుతుందనె ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో వైస్ చైర్మన్ దోనాదుల సత్యం, డైరెక్టర్లు జోగు వీరయ్య, వెంకటయ్య, దొల్యా నాయక్, సేవ్య నాయక్, జంగమ్మ రమేష్, వికాస్, సీఈఓ దేవేం దర్, సింగల్ విండో సిబ్బంది అల్లాజీ, పద్మాకర్, గోవిందాయ పల్లి మాజీ ఉపసర్పంచ్ ఎల్లా గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఒక సమూహంగా జీవించే వారి ఆటపాటలే జానపదం

ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు 24) ఒక సమూహంగా జీవించె వారి ఆటపాటలే జానపదం అని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రాము అన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారులు, ప్రపంచ జానపద దినోత్సవం వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లహరి ఫంక్షన్ హాల్ లొ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పాపిశెట్టి రాము హాజరై మాట్లాడుతూ ఒక సమూహంగా జీవించె వారి ఆటపాటలే జానపదం అని, ఈ ఫోక్ అనే పదాన్ని 1846 ఆగస్టు 22న విలియంజాన్ థామ్స్ అని భాషా శాస్త్రవేత్త తొలిసారి ఉపయోగించినట్లు ఆయన వివరించారు. ఆయన స్ఫూర్తితోనే వరల్డ్ ఫోక్ లోర్ డె ప్రతి సంవత్సరం ఆగస్టు 22న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని చెప్పారు. జానపద కథలు, సామెతలు, పొడుపు కథలు, పాటలు, వివిధ వాటిని, వ్యక్తీకరించిన ప్రజల లిఖిత సాహిత్యం ఒక నిర్దిష్ట ప్రదేశం, సమొహం కార్యాచరణ మొదలైన వాటికి సంబంధించిన కథలు ఇతిహాసాలు ,తెలిపేది



జానపదం అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జానపద కళాకారు లు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండ రాంచంద్రారెడ్డికి బికెఆర్, కాంగ్రెస్ నేతల నివాళి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు వెల్దండ జైపాల్‌రెడ్డి తండ్రి వెల్దండ రాంచంద్రారెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 23న నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం, తిరుమలాపూర్ గ్రామంలో మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు ఆదివారం తిరుమలాపూర్ గ్రామానికి చేరుకొని రాంచంద్రారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం వారు సి.ఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగత సహాయకులు జైపాల్‌రెడ్డి, ఆయన కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చినట్లు వివరించారు. నివాళులర్పించిన వారిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ నాయకులు, రేవంత్‌రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నట్లు కాంగ్రెస్ నాయకులు వివరించారు.

# బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఈరమల్ల శేఖర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరుచేసిన 15వేల రూపాయల చెక్కును ఆదివారం కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి సూచన మేరకు ఏఎంసి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్యఖర్చులు మంజూరుచేయించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ నేత కొండల్‌రెడ్డి లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోనపురం రమేష్, ఈరమల్ల శివ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 24): తొలి బహుజన పోరాట యోధుడు సర్ధార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహా ఏర్పాటుకు భూమిపూజ నిర్వహించారు. ఆదివారం మండంలోని లేమూరులో గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటుకు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పండల లక్ష్మయ్య గౌడ్,పలుస నర్సింహ గౌడ్, ఎలిమినేటి సంజీవగౌడ్, పలుస చంద్రయ్య గౌడ్, పెద్ద లక్ష్మయ్య గౌడ్, భిక్షపతిగౌడ్,దశరథగౌడ్,బి.అనిల్ గౌడ్,పల్స బాబుగౌడ్,పండల సత్యనారాయణ గౌడ్,పలుస వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదయ్య గౌడ్,కందికంటి బాబుగౌడ్, రమేష్ గౌడ్,కృష్ణగౌడ్, పండల నర్సింహగౌడ్,కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జికె కాలనీ చైతన్య భూమి ప్రాంగణంలో బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**● 42 శాతం బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు. ● తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం**

**కీసర,మేజర్ న్యూస్,(ఆగష్టు 24) :** బీసీల 42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతునట్లు తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం పేర్కొన్నారు. తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులుగా సానాది సాయిబాబ నియామకంలో భాగంగా విషయం తెలియజేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో వార వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది. 181వ పూలమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సానాది సాయిబాబ హాజరై పూలమాల సమర్పించారు. అనంతరం మాజి కౌన్సిలర్, ఆర్ జి కే కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, ఆర్ జి కే మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజులతో కలిసి తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ బీసీ రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ దళిత సంఘాల ఐ.కా.స రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మేరకు బీసీల 42% శాతం రిజర్వేషన్ల సాధన కోసం,తెలంగాణ దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి కమిటీ పక్షాన సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొంటూ, మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాల సాధనకై పోరాటం చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కువ జనాభా మన దళిత బహుజనులదేనని మనమంతా కలిసి ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం ఒక్కటిగా అందరం కలిసి బలంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలము వేరు కాదు మేమంతా ఒకటేనని ప్రజలను చైతన్య పరచడానికి, పాదయాత్ర, రథయాత్రలతో పాటు ప్రతి జిల్లాలో సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున దళిత బహుజనలంతా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మంగళ పూరి వెంకటేష్, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు యాట రాజు, ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోత రాజేంద్రప్రసాద్, మాల సంఘం గౌరవ అధ్యక్షులు తాడేపల్లి అబ్బులు,ఆర్ జి కె కాలనీ డెవలప్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తగిలే రాధాకృష్ణ, మాల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, మాల సంఘం కోశాధికారి చెన్నయ్య,ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, సంఘం సభ్యులు పాడుగుల చంద్రమౌళి,కెవి రావు, జయమయ్య, మురళి,తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధికి ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదు

**● దుకాణ సముదాయాల నిర్మాణంతో చిరు వ్యాపారులను ఆదుకోవాలి ● ఎంఐఎం పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్**




**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగష్టు 24):** అభివృద్ధికి ఎంఐఎం పార్టీ వ్యతిరేకం కాదని పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బీ.గుల్షన్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ముందు ఎన్నో ఏళ్లుగా డబ్బాలను ఏర్పాటు చేసుకొని చిరువ్యాపారాలతో జీవనం సాగిస్తుండగా అధికారులు డబ్బాలు తొలగించడంతో ఉపాధి కోల్పోయి వేదనకు గురవుతున్నారన్నారు. నిన్నటి వరకు రోడ్ల పక్కన చిరువ్యాపారాలతో జీవనం సాగించే వారు కుటుంబ పోషణ ఎలా అంటూ ఆందోళనకు గురవుతున్నారన్నారు. అభివృద్ధిలో డబ్బాలను మాత్రమే తొలగించడం సరైంది కాదని, అందరికీ ఒకే న్యాయం ఉండాలన్నారు. బతుకుదెరువు కోసం బస్టాండ్ ముందు చిరువ్యాపారాలతో కుటుంబాలను పోషించుకుంటున్న వ్యాపారులకు ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు దుకాణ సముదాయాలను నిర్మించి ఆదుకోవాలన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**దోమ, మేజర్ న్యూస్ (ఆగష్టు 24):** దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల 1986-87 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఎస్ జీ గార్డెన్‌లో ఘనంగా జరుపుకున్నారు. ముప్పై ఎనమిది ఏళ్ళ తరువాత వారంతా కుటుంబ సమేతంగా కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.వారికీ విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయ బృందాన్ని బాజా భజంత్రీలతో ఎంతో ఆప్యాయంగా సమావేశంకు ఆహ్వానించారు. విశ్రాంత ఉపాధ్యాయులు శేషయ్య చెనకేశవులు, సదానందం,బురానోద్దీన్, మిగత ఉపాధ్యాయ సేవలను పలువురు పూర్వ విధార్తులు ప్రశాంశించారు. మీరు నేర్పిన విద్యా మా జీవితాలకు బాగా ఉపయోగ పడిందని వారు స్థిర పడ్డ ఉద్యోగాలు వ్యాపారాలు పలువురు చేస్తున్న పనుల విషయాలను అందరు పూర్వ విధార్తులు తెలిపారు. చుడ ముచ్చటగా ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం మా తీపి గుర్తుల జ్ఞాపకాలను నెమరు వేసుకున్నట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు.ముప్పై యేనమిది ఏళ్ళ తరువాత కూడా పదవ తరగతి స్మృతులను గుర్తు చేసుకోవడం సంతోషించ దగ్గ విషయం అని దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె. రాజిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమన్ని ముందుండి నిర్వహించిన గులాం,సర్దార్,జనార్దన్,సురేష్, శ్రీశైలం, వెంకటయ్య, శ్రీనివాస్లకు లక్ష్మి నారాయణ,రామకృష్ణ,శ్రీనివాస్, తోటి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (ఆగష్టు 24) :** నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా అందిస్తున్న మెరుగైన వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయవల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి కాలనీలోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో వెంకటాపూర్ నీలిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఆయన పాల్గొని ప్రారంభించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని అన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోని ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోచారం మున్సిపాలిటీ ప్రజలకు నీలిమ ఆస్పత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలు మెరుగైన వైద్య సేవలు అందించడం హర్షనీయమని, నీలిమ ఆస్పత్రి చైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆస్పత్రిలో పేదలకు 50 శాతం తగ్గింపుతో మందులు అందిస్తున్నారని, గర్భిణిలతకు 9 కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఈ శిబిరంలో 510 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య యూత్ అధ్యక్షుడు బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు పాషం లక్ష్మణ్ యాదవ్, నందు నాయక్, సంతోష్ నాయక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, అంజి చారీ, లోకేష్ రెడ్డి, కార్తీక్, వినోద్ రెడ్డి, రవీందర్, శివశంకర్, రావుల శ్రీకాంత్, ప్రణత్, మహేష్, విగ్నేష్, గోపి, నీలిమ ఆస్పత్రి సిబ్బంది ఆశిష్, నగేష్, ఎడ్ల భరత్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



# హాస్పిటల్‌లో కర్చులకు ఆర్థిక సహాయం

**చేసిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్**




దోమ, మేజర్ న్యూస్ (ఆగష్టు 24): దోమ మండల పరిధిలో ని ఐనాపూర్ గ్రామానికీ చెందిన బొర్ర శ్రీను కుటుంబ సమస్యల వల్ల ఆత్మ హత్యచేసుకోవాడానికి ప్రయత్నిచగా కుటుంబ సభ్యులు కాపాడి హాస్పిటల్‌లో చేర్చారు. హాస్పిటల్ లో తక్షణ కర్చులకు సహాయం చెయ్యాలని సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ ని కోరగా వెంటనే స్పందించి 5000 రూపాయలు గూగుల్ పే ద్వార పంపారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతు చిన్న చిన్న విషయాలకు హత్మహత్యాలు చేసుకోవద్దు అని అన్నారు. ఏదైన సమస్య ఉంటే తన దృష్టికి తెస్తే పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పారిష్కరిస్తమని అన్నారు. మెరుగైన వైద్యం అందెందుకు కృషి చేస్తామని అన్నారు.

# కమ్యూనిస్టు మేధావి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దిగ్భ్రాంతి కలిగించింది

### సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య





శంషాబాద్క, మేజర్ న్యూస్ (ఆగస్టు 24) : కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేధావి సిపిఐ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అకాల మరణం చెందడం దిగ్భ్రాంతిని కలిగించిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి సిపిఐ నాయకులతో కలిసి జంగయ్య నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చిన్ననాటి నుండి విద్యార్థి యువజన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ విప్లవాల వైపు రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించి సిపిఐ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ ఎంపీగా ప్రజలకు సేవలందించిన మహా నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. ఇలాంటి విప్లవ నాయకులను కోల్పోవడం ప్రజా పోరాటాలకు ఉద్యమాలకు నష్టం కలిగిస్తాయి సుధాకర్ రెడ్డి ఆశయాలను కొనసాగించడానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులు అర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర నాయకుడు పుస్తకాల నర్సింగరావు పానుగంటి పర్వతాలు కే రామస్వామి ఓరుగంటి యాదయ్య టి రామకృష్ణ బుద్ధుల జంగయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం ఆర్ యాదగిరి పల్నాటి యాదయ్య ఎం ఏ రియాజ్ నరసింహారెడ్డి కే చందు యాదవ్ ఎం సత్తిరెడ్డి ఆనంద గౌడ్ పాలమాకుల శ్రీశైలం మంజుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ ఖాళీస్థలం లీజు కోసం బహిరంగ వేలం

కొందుర్గు, మేజర్‌న్యూస్(ఆగస్టు 24): మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి నరసింహ్మాస్వామి దేవాలయం ముందర ఉన్న ఖాళీ స్థలాన్ని లీజుకు ఇచ్చేందుకు గాను ఈ నెల 30వ తేదీ ఉదయం 11 గంటకు బహిరంగ వేలం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులు శర్మ, దేవస్థాన కమిటి చైర్మెన్ చేవెళ్ల కృష్ణయ్యలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవాలయ ఖాళీ స్థలం వివిధ వ్యాపారాలు చేసుకునేందుకు అనువుగా ఉందని, బహిరంగ వేలంలో పాల్గొనే వారు డిపాజిట్టుగా 10వేలు చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలని, అక్టోబర్1, 2025 నుంచి సెప్టెంబర్ 30, 2028 వరకు మూడు సంవత్సరాల పాటు లీజుకు ఇవ్వడం జరుగుతుందని పేర్కోన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనే వారు మండల కేంద్రంలోని దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని వారు కోరారు.

# కాసుల బాద్ వాగు వద్ద రోడ్డు ప్రమాదం

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఆగస్టు:24): మండల పరిధిలోని కాసుల బాద్ వాగు వద్ద ఆదివారం నాడు ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. చౌదరి గూడెం ఎస్ ఐ. విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ట్రాక్టర్ డ్రైవర్ రమేశ్ ఆజాగ్రత వలన ఈ రోడ్డు ప్రమాదం జరిగి నట్లు ఎస్. ఐ. విజయ్ తెలిపారు. మృతుడు కొందుర్గి మండల పరిధిలోని విశ్వ నాథ్ పూర్ గ్రామానికి చెందిన శంకరయ్య గౌడ్ అని ఎస్ ఐ విజయ్ తెలిపారు. మృతుని బార్య ప ద్మమ్మ పిర్ యదు మేరకు మృతుని షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కు పోస్ట్ మార్టం నిమిత్తం పంపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ తెలిపారు.

# డెక్కన్ అప్రైజింగ్ 2025కు అపూర్వ స్పందన

### బాడీబిల్డింగ్లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి సినీ నటుడు అల్లు శిరీష్






శంషాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24) : భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ అన్నారు. శంషాబాద్లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ... నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుకున్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అన్నారు. ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు. సహజ బాడీబిల్డింగ్ పట్ల నా ఆసక్తి మళ్లీ పెరిగిందన్నారు. నా ట్రైనర్ తరుణ్.. ఆయన ఒక ఐసీఎన్ అథ్లెట్ అన్నారు. గత ఏడాది నుంచి ఆయన మార్గదర్శకత్వంలో మళ్లీ నా శరీరాన్ని తీర్చిదిద్దుకోగలిగానని చెప్పారు. నిజమైన ఫిట్నెస్ అనేది ఎలాంటి షార్ట్కట్లు లేకుండా సాధించవచ్చనే నమ్మకం కలిగిందన్నారు. హైదరాబాద్లోనే 450కి పైగా ఐసీఎన్ అథ్లెట్లు ఉన్నారంటే ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఈ సహజ బాడీబిల్డింగ్ కమ్యూనిటీ నిరంతరం విస్తరిస్తూ ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. యువతకు నా విజ్ఞప్తి ఒక్కటే.. శరీరాన్ని తీర్చిదిద్దుకోవడానికి స్టెరాయిడ్లు అవసరం లేదన్నారు. సరైన ఆహారం, సరైన ట్రైనర్ మార్గదర్శకత్వం, నిరంతర క్రమశిక్షణ ఉంటే అద్భుతమైన శరీరాకృతిని సాధించవచ్చున్నారు. షార్ట్కట్లు ఆరోగ్యానికి హానికరమన్నారు. ఆరోగ్యం విషయంలోఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడ వద్దన్నారు. తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు నా మనవి ఒక్కటే.. బాడీబిల్డింగ్ను అధికారికంగా గుర్తించాలన్నారు. క్రీడాకారులకు స్పాన్సర్షిప్పు అందించాలన్నారు. ఎందుకంటే, బాడీబిల్డింగ్, పవర్లిఫ్టింగ్ క్రీడలు ఒలింపిక్స్లో గుర్తింపు పొందిన క్రీడలు అన్నారు. ఈ గుర్తింపు కూడా లేని క్రికెట్కే మన దేశంలో ఎంత ప్రాధాన్యం ఉందో అందరికీ తెలుసన్నారు. భారతదేశంలో బాడీబిల్డింగ్ తగిన గుర్తింపును లేకపోయినా, ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడాకారులకు గౌరవంతో పాటు ప్రైజ్ మనీ కూడా లభిస్తుందన్నారు. రెండు రోజుల పాటు అత్యంత ఉత్సాహంగా ఈ పోటీలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ ఏడాది జరిగిన 70కు పైగా ఐసీఎన్ పోటీలలో ఇది అతి పెద్దదిగా నిలిచింది. ఈ ఈవెంట్కు వెల్వర్స్ ప్రెజెంటింగ్ పార్ట్నర్గా వ్యవహరించింది. దేశ, విదేశాల నుంచి వచ్చిన నాలుగు వందల మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విభిన్న వయస్సు, వివిధ విభాగాలకు చెందిన వారు ఈ పోటీలో తమ ప్రతిభను ప్రదర్శించారు. బాడీబిల్డింగ్, ఫిట్ఫ్యాషన్, ఫిట్నెస్ మోడలింగ్, ట్రాన్స్ఫర్మేషన్ ఛాలెంజ్లలో పోటీ పడ్డారు. సినీ నటుడు అల్లు శిరీష్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య మాట్లాడుతూ ఐసీఎన్ ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీబిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజానికి మద్దతు ఇవ్వడమే తమ లక్ష్యమన్నారు. సహజ ఫిట్నెస్, సహజ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. హైదరాబాద్లో సహజ ఫిట్నెస్, ఫిట్ఫ్యాషన్, బాడీ బిల్డింగ్లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు. ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఐసీఎన్ ఇండియా హెడ్ జడ్జి జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ... భారతదేశంలో సహజ ఫిట్నెస్, సహజ ఫిట్ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ పోటీ ముఖ్య లక్ష్యం చిన్న వయస్సులో సహజ, డ్రగ్–రహిత ఫిట్నెస్ విలువలను అలవాటు చేయడమన్నారు. ఇలాంటి వేదిక వాళ్లకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వెల్వర్స్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ... ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్ను నిర్మించడానికి ఐసీఎన్తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు. ఐసీఎన్ పోటీలలో పాల్గొనే అథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్ను సమగ్రంగా ప్రోత్సహించడం, ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు. ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్డొనాల్డ్ స్థాపించారు. మాదకద్రవ్య రహిత ఫిట్నెస్, బాడీబిల్డింగ్కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్. ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది. 'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్నెస్ ఫెడరేషన్లలో ఒకటి. ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మాస్టర్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది. త్వరలోనే పిల్లల పోటీలు కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్నెస్ బ్రాండ్ వెల్వర్స్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ.. ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది. అథ్లెట్లకు వేదికపై, వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదినవేడుకల్లో వావ్ మ్యూజిక్ సందడి...!!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పీవీ లక్ష్మి గాయని సిరి తమ్ముడు శ్రీనివాస్ ప్రముఖ యాంకర్ గాయకుడు, ఆధ్వర్యంలో మెగాస్టార్ అందరివాడు ఆపద్బాంధవుడు చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా జరగాయి, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ కల్చరల్ ఆడిటోరియంలో వావ్ అధినేత్రి లక్ష్మి ఆధ్వర్యంలో ప్రముఖ నాయకులు సుబ్బరాజు చిరు వాసు మరియు రాము ప్రముఖ సామాజికవేత్త కవి విశ్లేషకుడు గాయకుడు ఆలూరి విల్సన్ సులక్షణా సరస్వతి , జ్యోతి , వాసు రవి, రజిని శ్యాం బాబు రణధీర్ ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గాయకుడు దేవేంద్ర గౌడ్ శ్రీరామ్ సుబ్బారెడ్డి , గోవింద రావు శ్రీకాంత్ చిన్నారావు, ప్రసన్న భానుమూర్తి , అరుణ్ రావు మొదలగువారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా విజయవంతంగా నిర్వహించారు మెగాస్టార్ చిరంజీవి మరియు మహేష్ బాబు నాగార్జున సినీ గేయాలతో కార్యక్రమాన్ని నిర్వహించినారు, వావ్ మ్యూజిక్ ఏర్పాటు చేసిన అనంతకాలంలోనే ఐదవ ఎపిసోడ్ నుండి ఆరోవ వెబ్సైట్లోకి పరుగులు తొక్కుతూ విజయ పదములో ముందుకి కొనసాగుతున్నది, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయకుమార్ విజయచిత్ర న్యూస్ అధినేత సినీ యాక్టర్, నిర్మాత విచ్చేసి సిరి మరియు శ్రీనివాస్ యాంకర్ గాయకుడు సహా కారంతో లక్ష్మి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఇందాక నిర్వహించి గాయనీ గాయకులకు తన వావ్ మ్యూజిక్ ద్వారా వేడుకలు నిర్వహించడం అనేది చాలా గొప్ప విషయం అని కొనియాడారు మరియొక అతిథి అంజనీకుమారి మాట్లాడుతూ చిరంజీవి యుగ పురుషుడు, స్వయంకృషితో పట్టుదలతో ఎదిగి తెలుగుసినీ ప్రపంచానికి ప్రపంచ దేశాలకు తెలియజేసిన వ్యక్తి చిరంజీవి అలాంటి వ్యక్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలి, మన ఎదుగుదలకు ఆయన ఒక ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు, ఈ కార్యక్రమాన్ని ఎంతో హుందాగా కొనసాగిస్తున్న లక్ష్మి కి, మరి ఇలాంటి కార్యక్రమాలు తనకు అవకాశం కల్పించినందుకు ఆమెకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు, ఎంతో ఉత్సాహంగ గా యని గాయకులకు చిరంజీవి పాటలు ఒక బూస్ట్ గా ఉత్సాహాన్ని నింపింది గాయని గాయకులందరూ లక్ష్మి కి సిరి కి శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

# గోర్ బంజారా హక్కుల సాధన సమితి ప్రారంభోత్సవం

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
పరిగి మండల కేంద్రంలో న్యూ గ్రాండ్ రెస్టారెంట్ లో ప్రతి తండా సేవాలాల్ కమిటీ సభ్యులతో అదేవిధంగా ప్రజాసంఘ నాయకులు సమక్షంలో సేవలాల్ మహారాజ్. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో పూజ చేసి వారి యొక్క ఆశయాలను ఆచరిస్తూన్న (ఎల్.హెచ్.పి.ఎస్.) నాయకులు గోవింద్ నాయక్,అలాగే అబ్దుల్ కలాం గ్రహీత మహమ్మద్ రఫీ, ఉపాధ్యాయులు మంచాన్ పల్లి శ్రీనివాస్, నారాయణపూర్ అనంతయ్య, పెద్దలు సయ్యద్ పల్లి రాములు, సింగం, అందరి సమక్షంలో గోర్ బంజారా సమాజం యొక్క ఆశయాలను ముందుకు ఎలా తీసుకుపోవాలి వారి యొక్క చరిత్ర గురించి వారికి తెలియపరిచి అలాగే బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంత రాజ్యాధికారం సాధించడం ప్రతి సాధారణ వ్యక్తి రాజ్యాధికారం కోసం పాటుపడాలని మన హక్కు కోసం మనమే ప్రశ్నించే గొంతుల మారాలని ప్రతి బంజారా సమాజానికి తండ వాసులకు మేల్కొల్పాలి అని తెలిపారు. అదేవిధంగా ప్రతి తండాను రెవెన్యూ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలి. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు సామాజిక సమానత్వం, విద్యా ఉపాధి, వ్యాపారం, మరియు సంప్రదాయ పరిరక్షణ అవకాశాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా పెద్ద ఎత్తున తాండవాసులు ఒక పండగల జరుపుకున్నారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు వర్థ్య వినోద్ జాదవ్, ఉపాధ్యక్షులు వీరేందర్ ఇద్దరు మాట్లాడుతూ బంజారా సమాజాన్ని అభివృద్ధి చెందిన దిశగా అడుగులు ముందుకు వేస్తాము అని భారత రాజ్యాంగం బద్దంగా మా కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.

# వినాయక మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి : ఎస్ఐ వసంత్

**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):** వినాయక మండపం ఏర్పాటుకు ముందుగానే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని అనుమతి పత్రంను పొందాలని దోమ ఎస్ఐ వసంత్ ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండపం ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో అప్లైచేసిన తర్వాత సంబంధిత పోలీస్ స్టేషన్‌కు దరఖాస్తు కాపీ ఖచ్చితంగా సమర్పించాలని వెల్లడించారు. మండపాలను రహదారులు, అంబులెన్స్ మార్గాలు, అగ్నిమాపక వాహనాల మార్గాలకు అడ్డంకులు కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా అమర్చాలని, షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకొని తప్పనిసరిగా ఉంచాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను మాత్రమే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగులు వాడరాదనీ, ప్లాస్టిక్ వాడకాన్నితగ్గించాలనిసూచించారు. అధిక శబ్దం, డీజే మ్యూజిక్ వాడరాదని పేర్కొన్నారు. ఊరేగింపుల కోసం ముందస్తు అనుమతి తీసుకుని, పోలీసులు సూచించిన మార్గంలోనే జరపాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైనచర్యలు తీసుకుంటామన్నారు. వినాయక చవితి, మిలాద్ ఉన్ నభి పండగల నేపథ్యంలో రేపు మంగళవారం నాడు 10:00గంటలకు దోమపోలీస్ స్టేషన్‌లో




మండలంలోని వివిధ గ్రామాల గణేష్ హిందు ఉత్సవ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు వివిధ గ్రామాలమాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు రాజకీయ నాయకులు పాల్గొనాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో ఫీస్ కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఎస్సై వసంత్ తెలియజేశారు.

# ప్రజా ఆరోగ్యమే యువజన కాంగ్రెస్ ధ్యేయం : కందాడి శ్రవణ్ రెడ్డి



**కీసర,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**
దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల వార్డ్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి నాయకత్వం వహించిన దమ్మాయిగూడ మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కందాడి శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ, “సమాజంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యం కాపాడటం యువజన కాంగ్రెస్ ప్రధాన ధ్యేయం. ప్రజలకు అవసరమైన వైద్యసేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలను తరచుగా నిర్వహిస్తాం. యువత ఎల్లప్పుడూ ప్రజలకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాం” అని పేర్కొన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బర్లపాటి, కీసర మండల ఉపాధ్యక్షులు అఖిలేష్ రెడ్డి, కొమ్ము ప్రవీణ్ సమన్వయంతో జరిగిన ఈ శిబిరాన్ని లైఫ్ లైన్ తులసి హాస్పిటల్ వైద్యులు నిర్వహించారు. శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు హాజరై రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, స్త్రీరోగాలు తదితర పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు మప్పు రామారావు, కీసర మండల అధ్యక్షులు కోలా కృష్ణ యాదవ్,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ జిల్లా ఇన్‌చార్జ్ సురేష్, జిల్లా అధ్యక్షులు అజయ్ బొమ్మకు, మాజీ యువ అధ్యక్షులు కందాడి శివరాం రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సింగిరెడ్డి హనుమంత్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బక్కని కుమార్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొనడంతో శిబిరం విజయవంతమైంది.

## బండ మాదారం విలేజ్ రోడ్డును
# 4 ఫీట్లకు పెంచండి...

● ఎంపీ ఈటలను కోరిన బండ మాదారం గ్రామ బిజెపి నాయకులు ● పిఏసిఎస్ డైరెక్టర్ మేకల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి ● సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈటెల



**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
బండ మాదారం క్వాటర్స్ నుంచి బండ మాదారం గ్రామం మీదుగా శ్రీ రంగవరం జిల్లా పరిషత్ పాఠశాల వరకు రోడ్డుకు ఇరువైపులా నాలుగు ఫీట్ల వెడల్పుతో బిటి రోడ్డును విస్తరించి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని బండ మాదారం గ్రామ బిజెపి నాయకులు ఆదివారం ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి విన్నవించారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ సానుకూలంగా స్పందించి రోడ్డు పనులను తొందరలోనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మేడ్చల్ జిల్లా మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్, బీజేపీ నాయకులు మేకల దేవేందర్ రెడ్డి,బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోచయ్య ముదిరాజ్, బండ మాదారం మత్స్యశాఖ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిర్ ప్రహరి గోడ నిర్మాణానికి సహకరించండి

● తాండూరు ఎమ్మెల్యేను కలిసిన నాయకులు




**హైదరాబాద్ ఎమ్మెల్యే నివాసంలో మనోహర్ రెడ్డిని కలిసిన కోటపల్లి నాయకులు**
**కోటపల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
కోటపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న హనుమాన్ మందిర ప్రహరీ గోడ నిర్మాణానికి సహకారం అందించడంతోపాటు కోటపల్లి మండల కేంద్రంలోని అన్ని కమిటీ హాల్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసేందుకు సహకరించాలని తాండూరు ఎమ్మెల్యే బియ్యని మనోహర్ రెడ్డిని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య తదితరులతో ఆదివారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసి శాలువాతో సన్మానించి అనంతరం కోటపల్లి అభివృద్ధిపై మాట్లాడారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో.. మార్కెట్ కమిటీచైర్మన్ అంజయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిత్ర శేఖర్, మాజీ సర్పంచ్ లు జ్ఞానేశ్వర్, శివానందం, కృష్ణ, మాజీ ఎంపీటీసీ సమ్మయ్య, మత్స్య శాఖ మాజీ చైర్మన్ నక్కల బందయ్య, గ్రామ పెద్దలు అమర్నాథ్ పంతులు, కిరణ్ కుమార్, కృష్ణ కుమార్, చాకలి రమేష్‌లు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సాల్విడ్ విద్యార్థుల ప్రతిభ

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):**
పరిగి జోనల్ స్థాయి వాలీబాల్ క్రీడల్లో సాల్విడ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కుల్కచర్ల మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ క్రీడల్లో బాలికల విభాగంలో అండర్ 14, అండర్ 17 సాల్విడ్ విద్యార్థులు మొదటి బహుమతి సాధించారు. విజయం సాధించిన విద్యార్థులకు మండల నాయకులు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల క్రీడా అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతం నుండి మరింత మంది విద్యార్థులను సిద్ధం చేసి దేశవాళీ క్రీడల్లో రాణించేందుకు కృషి చేస్తా అన్నారు.



# అక్రమ నిర్మాణానికి నోటీసులు..!

● మొదటి నోటీసును అందజేసిన మున్సిపల్ అధికారులు

● నోటీసులు ఇచ్చినా ఆగని అక్రమ నిర్మాణం

**వికారాబాద్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**: పట్టణంలోని అనంతగిరి రోడ్డులో గల రైలు పట్టాల వద్ద సర్వే నెం: 57లో నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణం కొనసాగిస్తున్నారు. 73 గజాలలో స్టిల్ట్ (కేవలం పార్కింగ్)తో పాటు రెండు ఫ్లోర్‌లకు అనుమతులు తీసుకొని 3 అంతస్తులు నిర్మించారు. పార్కింగ్‌కు వదిలేసిన స్టిల్ట్ ఫ్లోర్‌లో కూడా నిర్మాణాలు చేశారు. ఈ అక్రమ నిర్మాణంపై మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు నోటీసులు అందజేశారు. కాని నోటీసులు అందజేసినప్పటికి కూడా అవేవి పట్టనట్లుగా నిర్మాణదారుడు ధర్జాగా పనులు కొనసాగిస్తున్నారు.

నోటీసులను లెక్కచేయకుండా పనులను సాగించడం గమనార్హం. నిబందనలకు విరుద్ధంగా నిర్మించడమే కాకుండా మున్సిపల్ అధికారులను ఆదేశాలను లెక్కచేయకుండా పనులను కొనసాగించడం ఆశ్చర్యకర విషయం.

ఇలాంటి అక్రమార్కులపై మున్సిపల్ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# మత్స్య శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం

● మత్స్యకారుల్లో హర్షం

● మేడ్చల్ జిల్లాలో 68.05 లక్షల చేప పిల్లల జారవిడత

● సెప్టెంబర్ ఫస్ట్ వీక్‌లో ప్రారంభం

: జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుకీర్తి



**మేడ్చల్ జిల్లా,ప్రతినిధి మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**: వరుస వర్షాలతో చెరువులు నిండిపోవడంతో మేడ్చల్ జిల్లాలో మత్స్య కారులలో ఆనందం వెల్లివిరుస్తోంది.. జలకళతో కళకళలాడుతున్న చెరువుల్లో చేప పిల్లల జారవిడతకు మత్స్య శాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది.

**టెండర్లకు రంగం సిద్ధం**

చేప పిల్లల సరఫరా కోసం ఈ నెల 27, 28 తేదీల్లో బిడ్స్ నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఆగస్టు చివరలో లేదా సెప్టెంబర్ తొలి వారంలో 233 చెరువుల్లో 68.05 లక్షల చేప పిల్లలను ఉచితంగా జారవిడతకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**233 చెరువుల్లో చేపల జారవిడత**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 15 మండలాల్లో మొత్తం 233 చెరువులు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో శామీర్పేట పెద్ద చెరువు, ఘట్కేసర్ ఎదులాబాద్ చెరువు, మూడు చింతలపల్లి లక్ష్మాపూర్ చెరువు ప్రధానంగా ఉంటే, పట్టణ ప్రాంతాల్లో చర్లపల్లి నల్ల చెరువు, ఫాక్ సాగర్, జవహర్ నగర్, మల్కాపురం చెరువులు కీలకంగా ఉన్నాయి. మత్స్య శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి చేప పిల్లల జారవిడతకు సన్నాహాలు చేసింది.

**''మత్స్యకారుల ఆదాయానికి బలం''**

ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారిణి సుకీర్తి మాట్లాడుతూ..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మత్స్య శాఖ అధికారిణి సుకీర్తి

"చెరువులు నిండిన ఈ సమయమే చేప పిల్లల జారవిడతకు అనువైనది. జిల్లాలోని 233 చెరువుల్లో 68.05 లక్షల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. దీని వలన చేపల ఉత్పత్తి పెరుగుతుంది. మార్కెట్‌లో సరఫరా మెరుగవుతుంది. ముఖ్యంగా మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగనుంది" అని తెలిపారు.

# భక్తి శోభతో కిక్కిరిసిన.. రాజబొల్లారం బోనాలు



**మేడ్చల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**:ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని రాజ బొల్లారం గ్రామంలో ఆదివారం బోనాల పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలోని వివిధ కాలనీల ప్రజలు పోచమ్మ, ఎల్లమ్మ తల్లి సహా గ్రామ దేవతలకు భక్తి శ్రద్ధలతో సిద్ధం చేసుకున్న బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ఒడి బియ్యం, దూప, దీప, నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.పండుగ సందర్భంగా పురాతన దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించగా, సాయంత్రం బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద లు, యువకులు, మహిళలు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక సహాయం



కృష్ణయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)**: కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామానికి చెందిన మారెల్ల కృష్ణయ్య ఆదివారం మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న డిసిసి అధికారప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు రావిచేడ్ గ్రామానికి చేరుకొని కృష్ణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేష్ మృతుడి కుటుంబీకులకు 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. నివాళులర్పించినవారిలో కాంగ్రెస్ నాయకులు బీచ్య నాయక్, వెంకటేష్, మాజీ వార్డుసభ్యులు శ్రీశైలం, రావిచెడు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ గౌడ్, నాయకులు రమేష్ గౌడ్, చాకలి నరేష్, ప్రవీణ్, ఎండి మహమ్మద్, నక్క బీరప్ప, మారేళ్ల యాదగిరి, మహేందర్ తదితరులు ఉన్నారు.

## కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్‌ఫూ విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులతో మాస్టర్ రమేష్

**కొందుర్గు, మేజర్ న్యూస్ (ఆగస్టు 24)**: హైదరాబాద్ లోని యూసుఫ్ గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో బ్రూస్లీ జెట్ జిత్కొండో వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆల్‌స్టైల్ కుంగ్ ఫూ, కరాటే ఓపెన్ మార్షల్ టోర్నమెంట్‌లో కొందుర్గు న్యూ మాంక్స్ కుంగ్ ఫూ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు మాస్టర్ జిల్లెళ్ల రమేష్ ఆదివారం తెలిపారు. 14సంవత్సరాల అమ్మాయిల ఫైరింగ్ విభాగంలో ఎండి నహీద్ బంగారు పతకం, 12 సంవత్సరాల అమ్మాయిల కటాస్ విభాగంలో అనునయ బంగారు పతకం, 8 సంవత్సరాల అబ్బాయిల విభాగంలో ముజీబ్ బ్రౌన్ మెడల్ సాధించినట్లు రమేష్ తెలిపారు. అలాగే అబ్బాయిల 12 సంవత్సరాల కటాస్ విభాగంలో ఈ హర్షవర్ధన్ గౌడ్ బంగారు పతకం, 16 సంవత్సరాల ఫైరింగ్ విభాగంలో చాట్ల సాయితేజ బంగారు పతకం సాధించినట్లు మాస్టర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలను సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు.

# డీజేకి నో... పర్మిషన్

● నవరాత్రుల్లో అత్యుత్సహంతో డీజేలు పెట్టి కేసుల పాలు కావొద్దు

● డిజె అపరేటర్లతో కీసర సిఐ ఆంజనేయులు సమావేశం



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్ట్ 24)**:గణపతి నవరాత్రుల్లో డిజెలకు అనుమతులు లేవని ఆపరేటర్లు అత్యుత్సహంతో ఏర్పాటు చేసి కేసుల పాలు కావొద్దంటు కీసర సిఐ ఆంజనేయులు సూచనలు చేశారు. రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు రానున్న గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం సిఐ, ఎస్ఐల బృందం డిజె అపరేటర్లతో అవగాహన సమావేశం కీసర పోలిస్ స్టేషన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ మండపాల్లో డిజే సౌండ్ సిస్టమ్ వాడకూడదని, సరఫరా చేయకూడదని, సుప్రీం కోర్ట్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలనే సూచనలు ఉన్నాయని తెలియజేశారు. మండపాల వద్ద ఊరేగింపులో డిజె లను ఏర్పాటు చేస్తే వాటిని సీజ్ చేయడంతో పాటు అపరేటర్లపై చట్టంను అతిక్రమించినందుకు కేసులు నమోదు చేయాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లు వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, హరి ప్రసాద్, శ్రీనివాస్‌లతో పాటు సుమారు 30 మంది డిజే ఆపరేటర్లు పాల్గొన్నారు.